నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు PAGES : 12




అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్‌లో సిద్ధమవుతున్న సభావేదిక

»» అలంపూర్ సభ : మధ్యాహ్నం ఒంటిగంట
»» కొల్లాపూర్ సభ : మధ్యాహ్నం 2 గంటలు
»» నాగర్‌కర్నూల్ సభ : సాయంత్రం 4 గంటలు
»» కల్వకుర్తి సభ : సాయంత్రం 5

# అధినేత ఆగమనం



నేడు గద్వాల, కందనూలు జిల్లాల్లో జననేత పర్యటన

- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలకు సన్నాహాలు
- పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు
- పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పెద్ద ఎత్తున జనసమీకరణకు నేతల స్కెచ్
- గులాబీమయంగా సభా ప్రాంగణాలు
- బీఆర్‌ఎస్ సభలతో విపక్షాలకు వణుకు

వివరాలు 6లో..

జననేత రాక కోసం జగమంతా ఎదురుచూస్తున్నది. ఆదివారం జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గులాబీ బాస్ పర్యటించనున్నారు. అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ వస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో మీటింగ్‌లను గ్రాండ్ సక్సెస్ చేసే పనిలో గులాబీ పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. సభల ఏర్పాట్లను ఆయా ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్ అభ్యర్థులు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున సమీకరణ చేపట్టి అట్టహాసంగా నిర్వహించేందుకు నేతలు స్కెచ్ వేశారు. ఇప్పటికే సభా ప్రాంగణాలు గులాబీమయంగా మారాయి. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, రహదారులను జెండాలు ముంచెత్తాయి. భారీ సంఖ్యలో తరలివచ్చే జనం కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధినేత ఆగమనంతో నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొనగా.. విపక్షాలకు మాత్రం వణుకుపుడుతున్నది.

– మహబూబ్‌నగర్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఆత్మకూరు నుంచి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

# ఉత్సవ శోభితం.. అలంకారోత్సవం

- అలంకార ప్రియుడిగా కురుమూర్తిరాయుడు
- అంబరాన్నంటిన స్వర్ణాభరణాల ఊరేగింపు
- గోవింద నామస్మరణతో మార్మోగిన ఆత్మకూరు
- ఆభరణాల ధగధగతో పులకించిన కాంచనగుహ
- కనులపండువగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- పూజలు చేసిన ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

వివరాలు 8లో..

అలంకార ప్రియుడిగా కురుమూర్తి రాయుడు భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో అతిపెద్ద ఘట్టం స్వర్ణాభరణాల ఊరేగింపు అంబరాన్నంటింది. అమరచింత నుంచి పట్టువస్త్రాలను పద్మశాలీలు తీసుకురాగా.. ఆత్మకూరు ఎస్‌బీఐలో భద్రపర్చిన ఆభరణాలను బయటకు తీసి ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితోపాటు పలువురు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం గాడి వంశస్తుడైన లక్ష్మీనారాయణ పెట్టెను తలపై పెట్టుకొని ఊరేగింపుగా కురుమతి ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వాయిద్యాలైన కుర్వడోళ్లు, భాజా భజంత్రీలు, మేళతాళాల మోతలు ఓ వైపు.. మరోవైపు శివసత్తుల పూనకాలు, డీజే సౌండ్ హోరు, పటాకుల మోతతో ఆద్యంతం అట్టహాసంగా సాగింది. భక్తులు దారి పొడవునా ఆభరణాలను తాకి తన్మయత్వం చెందారు. ఆలయంలోని కురుమూర్తి రాయుడిని అలంకరించగా.. కాంచనగుహ పులకించింది. స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. ఆదివారం ప్రధాన ఘట్టమైన ఉద్దాలోత్సవం జరగనుండగా.. భక్తులు లక్షల్లో తరలిరానున్నారు.

– ఆత్మకూరు/దేవరకద్ర రూరల్ (సీసీకుంట)/అమరచింత, నవంబర్ 18



ఆభరణాల వెలుగుల్లో కాంతులీనుతున్న కురుమూర్తి రాయుడు



మునిమోక్షం గ్రామంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

హన్వాడ మండలంలో గొర్రెపిల్లను ఎత్తుకున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

12

# సేవకుడిగా పనిచేస్తా..

- అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..
- ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- అభివృద్ధి విఘాతకులను తరమికొట్టండి
- కాంగ్రెస్, బీజేపీవి దుర్మార్గపు రాజకీయాలు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# మోసకారి రేవంత్

- ముదిరాజ్‌లను మోసం చేసిన కాంగ్రెస్
- రాజకీయంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్
- బీఆర్‌ఎస్ హయాంలో కులవృత్తులకు పూర్వ వైభవం : మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- ముదిరాజ్‌లతో ఆత్మీయ సమ్మేళనం, హాజరైన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

వివరాలు 12లో..



నినదిస్తున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్, మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్